# ఎక్కడ చూస్తే అక్కడ కార్బన్

పల్లవి : ఎక్కడ ఎక్కడ ఎక్కడ వెతకను కార్బన్
నేనెక్కడ చూసిన అక్కడ నీవే కార్బన్ ॥ఎక్కడ॥

చరణం: నల్లగ నీవుంటావంటుంటారందరూ
కానీ
తళ తళ మెరిసే వజ్రములో
దాగుందెవ్వరూ
నీవే కార్బన్ నీవే కార్బన్ ॥ఎక్కడ॥

చరణం: ఘనమైన బొగ్గు నీవేనంటుంటారందరూ
కానీ
గ్యాసు పెట్రోలు రూపములల్లో
నిలిచిందెవ్వరూ
నీవే కార్బన్ నీవే కార్బన్ ॥ఎక్కడ॥

చరణం: మండే కర్రలో భాగం నీవంటుంటారందరూ
కానీ
మంటను ఆర్పే యంత్రాలల్లో
ఉండేదెవ్వరూ
నీవే కార్బన్ నీవే కార్బన్ ॥ఎక్కడ॥

చరణం: స్టీలే గట్టిది అంటుంటారు అందరూ
కానీ
మెత్తని ఇనుముతో కలిసి స్టీలును
గట్టి చేసిందెవ్వరు
నీవే కార్బన్ నీవే కార్బన్ ॥ఎక్కడ॥

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

చరణం: పప్పు చక్కెర నూనెల్లో నీవున్నావంటారందరూ
కానీ
విడిచే మలము మూత్రములల్లో
నిష్క్రమించేదెవ్వరు
నీవే కార్బన్ నీవే కార్బన్ ॥ఎక్కడ॥

చరణం: బ్రతికున్నప్పుడు రోజులు లెక్కిస్తారందరూ
కానీ
చచ్చిన తదుపరి రోజులు
లెక్కించేదెవ్వరూ
నీవే కార్బన్ నీవే కార్బన్ ॥ఎక్కడ॥

పద బంధం : ఓ ...ఓ...ఓ... కార్బన్
ఓ ...ఓ...ఓ... కార్బన్
నువ్వు లేనిదే ఈ భూమిపై
ఏ జీవీ జీవించలేడు
కార్బన్ .. కార్బన్ .. కార్బన్ .. ॥ఎక్కడ॥

IGNITE PHYSICS * THINK BETTER
ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

రచన
వి.నాగమూర్తి

సహకారం : బాల సాహిత్యం కథల రచయిత
SAKHAMURI SRINIVASULU- 9441075753
Contact at : ssmuri1975@gmail.com

గమనిక : ఇది లోహాల వ్యథ నాటికకు సంబంధించిన పాట